St 1 Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health    Best for Readers    THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 209 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 25 జూన్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 209 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 25 June 2025 PAGES : 8 PRICE : 3/-


# అరాచకాన్ని అణిచేస్తాం



- తాటాకు చప్పుళ్లకు మేం భయపడం
- మా ఐక్యత చెడిపోదు...కలిసే ఉంటాం
- మీ అరాచకాలు చూశాకే ఇక్కడి వరకు వచ్చాం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 25)

ఈనాడు, అమరావతి: 'ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయకత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం, మెతక ప్రభుత్వం కాదు. గుర్తుపెట్టుకోండి. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే సహించం. ప్రజల మధ్య భయాందోళనలు సృష్టించాలనుకుంటే చూస్తూ ఊరుకోం. తొక్కి నారతీస్తాం. కాలుకు కాలు మక్కికి మక్కి తీసేస్తాం' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పాత పాలకులను(జగన్‌ను ఉద్దేశించి) తీవ్ర స్వరంతో హెచ్చరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా వెలగపూడి సచివాలయం సమీపంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'గత ప్రభుత్వ పాలకులు అధికారం కోల్పోయినా, ప్రతిపక్షంలో ఉండి బలం లేకపోయినా.. వారి రౌడీయిజం, అసాంఘిక విధానాలు, అరాచక పద్ధతులు మారలేదు. వారి తప్పులను పోలీసు అధికారులు నిలువరిస్తే విదేశాల్లో ఉన్నా వదిలిపెట్టం అంటూ బెదిరిస్తున్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో ఇలాంటి అసాంఘిక చర్యల్ని సహించం. తాటాకు చప్పుళ్లకు భయపడం. సంస్కారం ఉన్నందున ఇంకా పద్ధతిగా మాట్లాడుతున్నాం' అని పవన్‌కల్యాణ్ అన్నారు.

**ఏ మాత్రం ఉపేక్షించం :** 'ప్రత్యేకించి రోడ్ల మీదకు వచ్చి బ్యానర్లు పట్టుకుని గొంతుకలు కోసేస్తాం అంటున్న వాళ్లకు చెబుతున్నా. ఈ డైలాగులు సినిమాలో చెప్పడానికి బాగుంటాయి. -మిగతా 2లో

# పోలవరం బనకచర్ల ప్రాజెక్టుపై అనుమానాలను నివృత్తి చేయాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 25)

పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని సీఎం చంద్రబాబు మంత్రులు, నేతలకు సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వరద జలాలే వాడుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టమూ లేదని అన్నారు. సచివాలయంలో రాష్ట్రమంత్రివర్గ సమావేశం ముగిసింది. మొత్తం 42 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు



మాట్లాడుతూ.. "తెలంగాణలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా అభ్యంతరం చెప్పలేదు. పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై నేతలంతా మాట్లాడాలి. కేవలం రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెబుతున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, నాయకులపై ఉంది." అని అన్నారు.

అమరావతిలో మలివిడత భూసేకరణపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. తొలివిడత నిబంధనలే మలివిడతకూ వర్తింపజేయాలని నిర్ణయించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాలను ఇన్‌ఛార్జి మంత్రి నేతృత్వంలో జిల్లాస్థాయిలో నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాల నిర్వహణకు ఆమోదం తెలిపారు. ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరించాలని సీఎం తేల్చి చెప్పారు. సాంకేతిక సమస్యల సాకుతో దాటవేత -మిగతా 2లో

# భారత్‌కు శాంతి విలువ తెలుసు

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 29)

ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సాయుధ దళాల పోరాటాన్ని ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ కీర్తించారు. మంగళవారం అదానీ గ్రూప్ 33వ వార్షిక సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆయన ఆపరేషన్ సిందూర్‌పై మాట్లాడారు. ఈసందర్భంగా భారత్‌కు శాంతి విలువ ఏంటో తెలుసని ఆయన పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను మన దళాలు నేలమట్టం చేశాయి. దీనిపై అదానీ మాట్లాడుతూ.. ' భారత్ చేపట్టిన -మిగతా 2లో



# బడి పిల్లలను ధర్నాకు తీసుకెళ్లిన వైకాపా మాజీ ఎమ్మెల్యే.. మంత్రి లోకేశ్ ఆగ్రహం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 25)

వైకాపాకు చెందిన పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే బడి పిల్లలను ధర్నాకు తీసుకెళ్లిన ఘటనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం తిరిగి వస్తుండగా ప్రమాదంలో బడి పిల్లలు గాయపడ్డారని, వారిలో ఇద్దరి పరిస్థితి సీరియస్‌గా ఉందని శ్యామ్ అనే వ్యక్తి 'ఎక్స్' ద్వారా మంత్రి లోకేశ్ దృష్టికి తెచ్చారు. ఎంఈవో, హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని కోరారు.శ్యామ్ ఫిర్యాదుపై మంత్రి స్పందించారు. "ఇది చాలా దారుణం, నేరం. అత్యవసరంగా విచారించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించా. గాయపడిన పిల్లలు, తల్లిదండ్రులకు మెరుగైన చికిత్స అందిస్తాం. పాఠశాలల్లో దురదృష్టకరమైన ఈ జోక్యం రాజకీయ పార్టీల నేతలు, అధికారులకు హెచ్చరిక కావాలి. ఏ రాజకీయ పార్టీ అయినా దయచేసి మీ స్వప్రయోజనాల కోసం పాఠశాలల జోలికి పోవద్దు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు. బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తాం" అని మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు.



# చైనా సాయంతోనే పాక్ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం

సీపెక్ ప్రాజెక్టుల పూర్తికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసిన పాక్ ప్రధాని

చైనా రాయబారితో భేటీలో పలు కీలక అంశాలపై చర్చించిన షెహబాజ్ షరీఫ్



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 29)

పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం వచ్చిందంటే, అందుకు చైనా అందించిన ఆర్థిక, ద్రవ్యపరమైన సహాయమే ప్రధాన కారణమని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ అన్నారు. -మిగతా 2లో

# అమరావతి నిర్మాణానికి మరోసారి భూ సమీకరణకు కేబినెట్ నిర్ణయం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 25)

రాజధాని అమరావతిలో మౌలిక వసతుల కోసం మరోసారి భూసమీకరణ చేయాలని కేబినెట్ నిర్ణయించిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒకేరకమైన రూల్స్‌తో ల్యాండ్ పూలింగ్ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఏపీ మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి మీడియాకు వివరించారు. " ప్రజలకు ఇబ్బంది లేకుండా నిబంధనలు సవరించాం.ఎన్‌జీటీ, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం జలవనరులను రక్షిస్తాం. అసైన్డ్, దేవాదాయ, లంక భూములపై జేసీతో దర్యాప్తు చేయిస్తాం. సర్వే సమయంలో సరిహద్దుల వద్ద సమస్యలు రాకుండా చూస్తాం. స్థానిక రైతులకు ఉచిత విద్య, వైద్య చికిత్స అందిస్తాం. గతంలో పునాదులు పూర్తయిన భవనాలు తొలుత పూర్తి చేస్తాం. టెండర్లు దక్కించుకున్న జీఏడీ, హెచ్‌వోడీ టవర్లను ఎన్‌సీసీ, ఎల్ అండ్ టీ, షాపూర్ పల్లోంజీ సంస్థకు అప్పగిస్తాం. సీఆర్‌డీఏ సమావేశ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది" అని పార్థసారథి తెలిపారు.



# ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధం ముగిసింది ట్రంప్ పోస్టు

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 29)

ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కొన్ని రోజులుగా క్షిపణులతో దాడులు చేసుకుంటున్న ఇరుదేశాలు కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చాయి. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్'లో మంగళవారం వేకువ జామున 3.32



(భారత కాలమానం) గంటలకు పోస్టు చేశారు. దీంతో 12 రోజులుగా జరుగుతున్న యుద్ధానికి ముగింపు దొరికినట్లైంది. మరికొన్ని గంటల్లోనే కాల్పుల విరమణ జరగనుంది. 24 గంటల తర్వాత యుద్ధం అధికారికంగా ముగియనున్నట్లు ప్రకటించనున్నారు. ఈ సందర్భంగా ట్రంప్ రెండు దేశాలను అభినందించారు. "అందరికీ అభినందనలు. ఇజ్రాయెల్, ఇరాన్‌లు పూర్తి కాల్పుల విరమణకు అంగీకరించాయి. మరో ఆరు గంటల్లో చర్యలు ప్రారంభం కానున్నాయి. 12 గంటల్లో యుద్ధం అధికారికంగా ముగియనుంది. తొలుత ఇరాన్ కాల్పుల విరమణను ప్రారంభించనుంది. అనంతరం ఇజ్రాయెల్ దాన్ని అనుసరించనుంది. దీంతో 12 రోజుల యుద్ధానికి ముగింపు కార్డు పడనుంది. ఒక దేశం కాల్పుల విరమణ పాటించేప్పుడు మరో దేశం శాంతి, గౌరవంతో ఉండాల్సి ఉంటుంది. ప్రతిదీ

# భాజపాలో చేరడానికి అవి సంకేతాలు కావు

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 29)

మోదీ సర్కారు అనుకూల వ్యాఖ్యలు చేస్తూ సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్ . తాజాగా మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానాలపై ప్రశంసలు కురిపిస్తూ ఆయన ఓ ఆంగ్ల పత్రికలో రాసిన వ్యాసం చర్చనీయాంశమైంది. ఈక్రమంలో ఆయన భాజపా లో చేరడం ఖాయమనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఈ ఊహాగానాలపై తాజాగా థరూర్ స్పందించారు. 'ఆపరేషన్ సిందూర్ విజయాన్ని వివరించిన వ్యాసం అది. అన్ని పార్టీల ఐక్యతను అది చెబుతోంది. ఇతర దేశాలతో సంబంధాలు బలపరుచుకోవడంలో ప్రధాని మోదీ శక్తి, చైతన్యం ప్రదర్శించారని నేను చెప్పా. ఇది భాజపా లేక కాంగ్రెస్ విదేశాంగ విధానాలకు సంబంధించింది కాదు. ఇది భారత విదేశాంగ విధానం గురించి మాత్రమే. నేను 11 ఏళ్ల క్రితం పార్లమెంటు విదేశాంగ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు కూడా ఇదే విషయం పేర్కొన్నా. నేను ఇలా మాట్లాడటం భాజపాలో చేరడానికి సంకేతం కాదు. ఇది జాతీయ ఐక్యతకు సంబంధించింది' అని ఆయన పేర్కొన్నారు. శశిథరూర్ రాసిన వ్యాసాన్ని ప్రధాని కార్యాలయం సోమవారం ఎక్స్‌లో పోస్టు చేసింది. అందులో ప్రపంచవ్యాప్తంగా దేశం ఒంటరిగా ఉందంటూ మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానంపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలకు విరుద్ధంగా ఆయన పేర్కొనడం గమనార్హం. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత జరిగిన దౌత్యపరమైన కృషి జాతీయ సంకల్పం, -మిగతా 2లో



# జనం మరిచిపోతారనే జగన్ తంటాలు: షర్మిల

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 25)

ఎన్నికల్లో వైకాపా ఓడిపోయాకే మాజీ సీఎం జగన్ ప్రజల్లోకి వస్తున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఉనికి కోసం బలప్రదర్శనలు చేస్తున్నారని.. జనం మరిచిపోతారనే ఈ తంటాలు పడుతున్నారని ఎద్దేవా చేశారు. నెల్లూరులో మీడియాతో షర్మిల మాట్లాడారు. "జగన్ వాహనం కింద పడి సింగయ్య అనే వ్యక్తి చనిపోవడం దురదృష్టకరం. జగన్ దీన్ని గమనించకపోవడం బాధాకరం. ఈ ఘటనను ఫేక్ అనడం తప్పు. మానవత్వం గురించి మాట్లాడే హక్కు ఆయనకు లేదు. ప్రజలను చంపుతున్నా జగన్ పర్యటనలకు ఎందుకు అనుమతి ఇస్తున్నారు?అసెంబ్లీ వేదికగా ఆయన పోరాటాలు చేయాలి. అక్కడికి వెళ్లే దమ్ములేకే బయట మాట్లాడుతున్నారు" అని షర్మిల విమర్శించారు.



మొదటి పేజీ తరువాయి

# అరాచకాన్ని అణిచేస్తాం

నేనూ సినిమాల నుంచి వచ్చిన వాణ్ణే. శాంతిభద్రతలు చిన్నపాటిగా క్షీణించినా ఊరుకోం. ప్రజల్లో భయాందోళన తీసుకువద్దామనుకుంటే ఏ మాత్రం ఉపేక్షించం' అని పవన్‌కల్యాణ్ హెచ్చరించారు.

**వికసిత్ భారత్ లక్ష్య సాధన దిశగా**

'కూటమి ప్రభుత్వంలో వికసిత్ భారత్ లక్ష్యసాధన దిశగా వెళ్తున్నాం. రూ.3,000 పింఛను రూ.4,000కు పెంచాం. దివ్యాంగుల పింఛను రూ.6,000 చేశాం. అన్నక్యాంటీన్లతో సగటున 3లక్షల మంది ఆకలి తీరుస్తున్నాం. దీపం పథకం ద్వారా 1.15 కోట్ల మందికి గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. మత్స్యకారులకు ఏడాదికి రూ.266 కోట్లు ఇస్తున్నాం. మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టి మంత్రి లోకేశ్ ఆదర్శంగా నిలిచారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. 20 లక్షల మందికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రం బ్రాండ్ పెంచి రూ.9.4 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాం. 20 వేల కి.మీ. మేర రహదారులు మరమ్మతులు చేయించాం. ఉప ప్రణాళిక నిధులు మళ్లించకుండా ఉపాధి పథకాలు అమలు చేస్తున్నాం. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 5.10 లక్షల కుటుంబాలకు వంద రోజుల పనిదినాలు కల్పించాం. ఒకేసారి 13,326 గ్రామసభలు నిర్వహించి రికార్డు సృష్టించాం. రూ.556 కోట్లతో గిరిజన గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. కుంకీ ఏనుగులు తీసుకువచ్చాం. ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టేందుకు చర్యలు తీసుకున్నాం. రూ.1,122 కోట్లతో నగర వనాలు నిర్మిస్తున్నాం. రూ.388 కోట్లతో పిఠాపురం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టాం' అని ఉప ముఖ్యమంత్రి వివరించారు.

**కూటమి ప్రభుత్వం రాకపోతే ఎలా ఉండేదో ఆలోచించాలి..**

'మొదటి నుంచి కూడా ఈ రాష్ట్రం బాగుండాలని కోరుకుంటూ ఉన్న వ్యక్తిని నేను. 2014లో రాష్ట్ర విభజన నాటి నుంచి ఆంధ్రప్రదేశ్ బాగుండాలని ఆకాంక్షించా. విభజన జరిగితే రాష్ట్రం ఎలా అయిపోయిందో చూశాం. ఏపీ బాగు కోసం నిస్వార్థంగా పని చేస్తూ వచ్చా. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత అయిదేళ్లూ విధ్వంసపాలన సాగింది. ప్రజాస్వామ్యహితాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికీ ఇది ఆందోళన కలిగించింది. అపార అనుభవం ఉన్న చంద్రబాబును అరెస్టు చేశారు. నన్ను బయటకు రానివ్వకుండా అడ్డుకున్నారు. అరెస్టులు, నిర్బంధాలు, అసలు ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ వెలుగు వస్తుందా, భయం గుప్పిట్లో బతకాలా అన్న పరిస్థితి నుంచి ఇక్కడికి వచ్చాం. అసలు ఏపీలో కూటమి ప్రభుత్వం రాకుండా ఉంటే ఎలా ఉండేదో అంతా ఒకసారి ఆలోచించాలి. ఇప్పుడు స్వర్ణాంధ్ర సాధన దిశగా అడుగులు వేస్తున్నాం. ఈ పరిస్థితికి రావడానికి పెద్ద పోరాటమే చేయాల్సి వచ్చింది. ఇదంతా ఎప్పుడూ మరిచిపోకుండా గుర్తు చేసుకోవాలి' అని పవన్‌కల్యాణ్ అన్నారు.

**మళ్లీ ఆ ప్రభుత్వం రాదు...**

'అన్ని స్థాయిల అధికారులకూ ఒకటే చెబుతున్నా. శాంతిభద్రతల విషయంలో రాజీపడకుండా ముందుకు వెళ్లండి. చట్టప్రకారం చర్యలు తీసుకోండి. చాలామందికి ఒక ఆలోచన ఉండొచ్చు. మళ్లీ ఆ ప్రభుత్వం వస్తుందేమో, వస్తే ఏమవుతుందో అని. జగన్ ప్రభుత్వం మళ్లీ రాదు-రానివ్వం. మీకు భరోసా ఇస్తున్నా, మీకు నమ్మకంగా చెబుతున్నా. కూటమి ప్రభుత్వం 15-20 ఏళ్లు అధికారంలో ఉండాలని మేము మాట్లాడుకున్నాం. వికసిత్ భారత్‌లో ఏపీ భాగంగా ఉండాలంటే కూటమి ప్రభుత్వం కొనసాగాలి. ఈ ఐక్యత చెడగొట్టే పరిస్థితుల్లో నేను లేను. మేం ఎవరం లేము' అని ఉప ముఖ్యమంత్రి సుస్పష్ట ప్రకటన చేశారు.

# ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధం ముగిసింది ట్రంప్ పోస్టు

సరిగ్గా జరుగుతుందనే భావిస్తున్నాను. ఇందు కోసం నేను రెండు దేశాలను అభినందించాలనుకుంటున్నాను. ఈ యద్ధం ఏళ్ల తరబడి కొనసాగి ఉంటే పశ్చిమాసియా నాశనమయ్యేది. కానీ అలా జరగలేదు. ఇక ముందూ అలా జరగదు. ఇజ్రాయెల్, ఇరాన్‌తో సహా మధ్యప్రాచ్యం, ప్రపంచ దేశాలతోపాటు అమెరికాకు దేవుడి దయ ఉంటుంది" అని ట్రంప్ పేర్కొన్నారు.

**శాంతివైపు అడుగులు వేయాలని..**అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా 'ఆపరేషన్ బషరత్ అల్ ఫాత్' పేరుతో ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టిన సంగతి తెలిసిందే. దీనిపై ట్రంప్ స్పందిస్తూ.. ముందే చెప్పినందుకు ధన్యవాదాలు అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇకనైనా ఇరాన్ తన పంథాను మార్చుకొని శాంతివైపు అడుగులు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే సమయంలో ఇజ్రాయెల్ సైతం శాంతి ఒప్పందం కుదుర్చుకోవడానికి తాను ప్రోత్సహిస్తానని తెలిపారు. ఇప్పుడు ఇరు దేశాలు యుద్ధానికి ముగింపు పలికాయని ట్రంప్ ప్రకటించారు.

# భాజపాలో చేరడానికి అవి సంకేతాలు కావు

ప్రభావవంతమైన వ్యక్తీకరణకు రుజువుగా పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన పరిణామాలు, ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దృఢమైన ప్రతిస్పందనను చాటిచెప్పిందని తెలిపారు. ఇది మన విదేశాంగ విధానానికి కీలక ఘట్టాన్ని అందించిందని వ్యాఖ్యానించారు.

# పోలవరంబనకచర్ల ప్రాజెక్టుపై అనుమానాలను నివృత్తి చేయాలి

ధోరణి సరికాదని, ఇబ్బందులుంటే తనతో మాట్లాడవచ్చన్నారు. రెవెన్యూ సమస్యలపై తరచూ అడుగుతూనే ఉంటానని గట్టిగా చెప్పారు. కూటమి ఏడాది విజయాలు ఇంటింటికీ తీసుకెళ్లే కార్యాచరణ రూపొందించామన్న సీఎం.. జులై 1 నుంచి ఎమ్మెల్యేలు ఆ బాధ్యత తీసుకోవాలన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ, విరాళాలకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు.

# భారత్‌కు శాంతి విలువ తెలుసు

ఆపరేషన్ సిందూర్‌లో మన బలగాలు అత్యంత ధైర్యసాహసాలు కనబరిచాయి. పేరు, ప్రతిష్టలు, పతకాల కోసం కాకుండా విధి నిర్వహణలో భాగంగా పనిచేశారు. శాంతి ఉచితంగా రాదని, సంపాదించుకోవాలని వారి ధైర్యం మనకు గుర్తుచేసింది. శాంతి విలువ ఏంటో భారత్‌కు తెలుసు. అలా అని ఎవరైనా మనకు హాని కలిగించాలని చూస్తే.. వారి భాషలో ఎలా స్పందించాలో కూడా మనకు బాగా తెలుసు' అని అదానీ పేర్కొన్నారు.

ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్‌లో అదానీ డిఫెన్స్ డ్రోన్లు కూడా భాగమయ్యాయని ఆయన తెలిపారు. అందులో తాము విజయం సాధించామన్నారు. తమ యాంటీ డ్రోన్ వ్యవస్థలు మన దళాలను, పౌరులను రక్షించడంలో సహాయపడ్డాయని వెల్లడించారు. ఇక, ఈసందర్భంగా ఆయన ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం గురించి కూడా మాట్లాడారు. ఆ ఘటనలో మరణించిన వారికి ఆయన సంతాపం వ్యక్తం చేశారు.

# చైనా సాయంతోనే పాక్ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం

చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (సీపెక్) కింద చేపట్టిన వివిధ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి బీజింగ్‌తో కలిసి పనిచేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. చైనా రాయబారి జియాంగ్ జైడాంగ్‌తో జరిగిన సమావేశంలో షెహబాజ్ షరీఫ్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు అధికారిక ప్రకటన వెలువడింది.పాకిస్థాన్, చైనా మధ్య ఉన్న చారిత్రక, బలమైన, అన్ని కాలాల్లోనూ కొనసాగే వ్యూహాత్మక సహకార భాగస్వామ్యాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుతం కొనసాగుతున్న సీపెక్ ప్రాజెక్టుల విజయవంతమైన అమలు కోసం చైనాతో కలిసి పనిచేయడానికి పాకిస్థాన్ పూర్తిగా నిబద్ధతతో ఉందని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెషావర్, కరాచీల మధ్య రైలు మార్గాన్ని ఆధునీకరించే ఎంఎల్-1 (మెయిన్ లైన్-1) రైల్వే ప్రాజెక్ట్, కారకోరం హైవే పునర్నిర్మాణం, గ్వాదర్ పోర్ట్ కార్యాచరణ, అలాగే వ్యవసాయం, పారిశ్రామిక, ఐటీ రంగాల్లో సహకారం వంటి కీలక ప్రాజెక్టులను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు."పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి, దేశ స్థూల ఆర్థిక దృక్పథాన్ని మెరుగుపరచడానికి చైనా నిరంతరం అందిస్తున్న ఆర్థిక సహాయానికి పాకిస్థాన్ తరఫున ప్రధాని షరీఫ్ కృతజ్ఞతలు తెలిపారు" అని అధికారిక ప్రకటన పేర్కొంది. ఇది తమ ప్రభుత్వ సామాజిక-ఆర్థిక అభివృద్ధి అజెండాకు చాలా కీలకమని ఆయన అన్నారు.

60 బిలియన్ డాలర్లకు పైగా విలువైన సీపెక్ ప్రాజెక్టు గ్వాదర్ పోర్టును చైనాలోని జిన్‌జియాంగ్ ప్రావిన్స్‌తో కలుపుతుంది. బీజింగ్ చేపట్టిన ప్రపంచ మౌలిక సదుపాయాలు, పెట్టుబడి కార్యక్రమమైన బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బీఆర్ఐ)లో సీపెక్ అతిపెద్ద భాగస్వామ్యంగా పరిగణించబడుతోంది. 2013లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు విలువ కాలక్రమేణా 62 బిలియన్ డాలర్లకు పైగా పెరిగింది. అయితే, ఈ కారిడార్ పాక్ ఆక్రమిత కశ్మీర్ గుండా వెళుతుండటంతో భారత్ దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.షరీఫ్, జియాంగ్‌ల మధ్య జరిగిన ఈ సమావేశంలో ప్రాంతీయ భద్రతా పరిస్థితులు, ముఖ్యంగా ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఇటీవలి ఉద్రిక్తతలు కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. సంక్షోభానికి చర్చలు, దౌత్యం ద్వారా శాంతియుత పరిష్కారం కోసం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలితో సహా ప్రతి దౌత్య వేదికపై పాకిస్థాన్ పోషిస్తున్న చురుకైన, సానుకూల పాత్రను చైనా రాయబారి ప్రశంసించినట్లు ప్రకటన వెల్లడించింది.

# ఎంఈఓను ఘనంగా సత్కరించిన హబీబుల్లా ఫౌండేషన్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)

డిప్యూటీ డిఈఓగా నూతనంగా నియమితులైన పొదిలి మండల విద్యాశాఖ అధికారి మామిళ్ళపల్లి శ్రీనివాస్‌రెడ్డిని హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరిముల్లా బేగ్ మంగళవారం స్థానిక ఎంఆర్‌సి భవన్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా, పూలబొకేతో సత్కరించారు. నూతన బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ డీఈవో మామిళ్ళపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థికి అన్యాయం జరగకుండా ప్రత్యేకంగా స్కూల్స్, హాస్టల్స్ తనిఖీలు చేస్తామని, ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించి తనకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రబ్బాని మౌలానా, ఏజిపి షబ్బీర్, గౌస్, రబ్బాని, తదితరులు పాల్గొన్నారు.

# నేడు తహసీల్దార్ కార్యాలయంలో స్పెషల్ గ్రీవెన్స్

## తహసీల్దార్ టి శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 24)

ఈ నెల 25న బుధవారం ఉదయం 10 గంటల నుంచి ఉలవపాడు తహసీల్దార్ వారి కార్యాలయంలో సబ్ కలెక్టర్ కందుకూరు వారి సమక్షంలో స్పెషల్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉలవపాడు మండల, పరిసర ప్రాంత ప్రజానీకానికి తహసిల్దార్ టి. శ్రీనివాసరావు తెలిపారు. ఉలవపాడు మండలం ప్రజలు ఈ గ్రీవెన్స్ లో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవలసిందిగా తహసిల్దార్ టి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కరేడు, అలగాయపాలెం రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తోంది

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 24)

ఉలవపాడు మండలం కరేడు- 2, 3 రైతు సేవ కేంద్రాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ మండల వ్యవసాయ అధికారి డి.విజయకుమార్, మండల ఉద్యాన అధికారి వి విశాల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన సందర్భంగా మండలంలోని అలగాయపాలెం, టెంకాయ చెట్ల పాలెం ప్రాంతాల్లో వేరుశనగ పంట వేయడం ప్రారంభించారు. ఈ వేరుశనగ విత్తనాలు విత్తుకోవడంలో రైతులు తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది, అలాగే రైతులు నేలలు కేంద్రీయ కర్బనాన్ని పెంచే విధంగా కృషి చేయాలని, వేరుశనగ పంటలు విత్తన శుద్ధి మరియు విత్తిన వెంటనే చేయాల్సిన కలుపు నివారణ చర్యలను గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. మండల ఉద్యాన అధికారి వి.విశాల్ మాట్లాడుతూ కరేడు పరిసర ప్రాంతాలలో కూరగాయ పంటలకు రైతులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు కూరగాయలతో పాటు పూలు పండ్లు అంటే పంటలకు కూడా అదేవిధంగా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇంకా ఉద్యాన శాఖలో గల వివిధ రకాల పథకాల గురించి రైతులకు వివరించారు, రైతులు వేరుశనగ పంటకు ప్రత్యామ్నాయ పండుగ పసుపు అల్లం వంటి పంటలను కూడా సాగు చేయాలని రైతులకు ఎప్పుడు ఏ విధంగా అవసరమైన సాంకేతికపరమైన సహాయాన్ని అందించడానికి తమ అందుబాటులో ఉంటామన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోడం ఇంచార్జ్ షేక్ మొహమ్మద్ భాష, కరేడు వ్యవసాయ సహాయకులు మానస ప్రియదర్శిని, అలాగాయపాలెం వ్యవసాయ సహాయకులు వంశీకృష్ణ మరియు అలగాయపాలెం గ్రామ రైతులు పాల్గొన్నారు.









# తంగెళ్ళలో పొలం పిలుస్తోంది

(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జూన్ 24)





మండలంలోని తంగెళ్ళ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ 50 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలైన జనుము, జీలుగలను రైతులకు అందించడం జరుగుతుందని, అవసరమైన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి బుకింగ్ చేసుకుని డబ్బులు కట్టిన 7 రోజుల లోపు విత్తనాలను రైతుకు అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా తంగెళ్ళ రైతు సేవా కేంద్రం పరిధిలో అన్నదాత సుఖీభవ పథకానికి 5 మంది ఈకేవైసీ పెండింగ్ ఉన్నారని, వారు కూడా త్వరగా వచ్చి ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్ కి కౌలు కార్డులను రెవెన్యూ సిబ్బంది సహకారంతో కౌలు రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మట్టి పరీక్ష ఫలితాల పత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు శ్రీను, కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సుధీర్, గ్రామ వ్యవసాయ సహాయకులు యశ్వంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 03.05.24
శనివారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



# పోలీసు కస్టడీకి వీరయ్య చౌదరి హత్య కేసు నిందితులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)

నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసులో నలుగురు నిందితులను ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకు పోలీసు కస్టడీకి అప్పగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. హత్యకేసులో (తరువాయి 4లో...)

## 11 ఏళ్ల బీజేపీ పాలనలో

# రాష్ట్రానికి తీవ్ర అన్యాయం




- రాష్ట్రంలో టిడిపి, జనసేన, వైసీపీలు బిజెపికి అనుబంధ పార్టీలే
- కేంద్రంపై నిధుల కోసం పోరాడే శక్తి కూటమికి గాని, వైసిపి కి గాని లేవు
- డబుల్ ఇంజన్ కాదు, ట్రబుల్ ఇంజన్ ప్రభుత్వాలు
- మానవత్వం గురించి జగన్ కి మాట్లాడే హక్కు లేదు
- జగన్ గురించి మాట్లాడటం నా అజెండా కాదు
- 5 ఏళ్లు మద్యం కుంభకోణం చేసి..
- ఇప్పుడు జనాల మధ్యకు రావడం విడ్డూరం
- ఉనికి కోసం బలప్రదర్శనలు చేస్తున్నారు
- ఒంగోలు పర్యటనలో వైయస్ షర్మిల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)

కేంద్రంలో 11 సంవత్సరాల బిజెపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల ధ్వజమెత్తారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా మంగళవారం షర్మిల ఒంగోలు విచ్చేశారు. ఈ సందర్భంగా ఒంగోలులోని చర్చి సెంటర్లో గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గుంటూరు రోడ్ లోని పిఏజీ కన్వెన్షన్ వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం అయ్యారు. షర్మిలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, రాష్ట్ర కార్యదర్శి ఈదా సుధాకర్ రెడ్డి, కైపు కృష్ణారెడ్డి తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి పరిచేందుకే రాష్ట్ర పర్యటన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో టీడీపీ,జనసేన వైసీపీ మూడు బీజేపీ పార్టీలే అని,ఒకరిది సక్రమ పొత్తు, మరొకరిది అక్రమ పొత్తు అన్నారు.అధికారంలో ఉన్న 5 ఏళ్లలో జగన్ కూడా బీజేపీ కి ఊడిగం చేశాడన్నారు. వైయస్సార్ కొడుకు అయ్యి ఉండి బీజేపీ అన్ని బిల్లులకు మద్దతు ఇచ్చారని విమర్శించారు.ఇప్పుడు చంద్రబాబు రాత్రి పడ్డ గొయ్యిలో పగలు పడ్డారని ఎద్దేవా చేశారు.రాష్ట్రానికి ఏ ఒక్క మేలు చేయని బీజేపీకి బాబు,పవన్ ఊడిగం చేస్తున్నారన్నారు.- బీజేపీ గత 11 ఏళ్లుగా మోసం చేస్తూనే ఉందన్నారు.ప్రత్యేక హోదా మీద బీజేపీ మోసం చేసిందని, పోలవరం ఎత్తు తగ్గించి అన్యాయం చేసిందని,పోలవరం ఎత్తు తగ్గిస్తుంటే రాష్ట్ర ఎంపీలు ఒక్కరు కూడా మాట్లాడలేదన్నారు. ఒక్కరికి బీజేపీ మీద వ్యతిరేకంగా మాట్లాడే దమ్ము లేదన్నారు.విభజన హామీలు విస్మరిస్తుంటే నోరు మెదపరన్నారు. రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత,- ఢిల్లీని మించే రాజధాని అంటూ మోసం చేస్తుంటే బాబు,పవన్ కనీసం ప్రశ్నించడం లేదని ధ్వజమెత్తారు.- ఏడాది పాలన అంతా గొప్పల మయని,డబుల్ ఇంజన్ కాదు.. ట్రబుల్ ఇంజన్ సర్కారని విమర్శించారు.- సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ అని,సూపర్ సిక్స్ అంతా మోసమే అన్నారు.ప్రతి రైతుకి 20 వేలు ఇస్తా అని ఇంత వరకు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో 85 లక్షల మంది రైతులు ఉంటే 45 లక్షల మందికి ఇస్తున్నాం అని చెప్తున్నారని,తల్లికి వందనం కింద బిడ్డలను మోసం చేస్తున్నారన్నారు.87 లక్షల మంది పిల్లలు ఉంటే..67 లక్షల మందికి ఇచ్చారని విమర్శించారు. 20 లక్షల మంది బిడ్డలకు ఎగ్గొట్టారని,నిరుద్యోగ భృతి ఊసే లేదని, మహిళలకు మహిళా శక్తి ఇక లేదన్నారు.ఈ పథకాన్ని పి 4 పథకానికి లింక్ పెట్టారనిఎన్నికల ముందు పి 4 కి లింక్ పెడతాం అని ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు.ఒక్కో మహిళలకు 18 వేలు ఇస్తామని రెండు కోట్ల మంది మహిళలను మోసం చేశారన్నారు. గ్యాస్ ఒక్కటి అరకొర ఇచ్చి గొప్పలు చేస్తున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ఊసే లేదని,కర్ణాటక,తెలంగాణలో గొప్పగా ఉచిత బస్సు అమలు అవుతుందని పేర్కొన్నారు. మహిళలకు భద్రత కల్పించాలని సోయి కూడా లేదని,పండుగలు పబ్బాలు అంటూ కాలయాపన చేస్తున్నారన్నారు.- జాబ్ క్యాలెండర్ లేదు. ఒక్కరికి ఉద్యోగాలు లేవు. ఫీజు రీయింబర్స్ బకాయిలు రాష్ట్రంలో 4700 కోట్లు, ఆరోగ్య శ్రీ బకాయిలు 4 వేల కోట్లు ఎక్కడ అని ప్రశ్నించారు. ఏడాదిలో 15 వేల కోట్ల విద్యుత్ భారం వేశారని,ఎస్సీ,ఎస్టీ,బీసీలకు 47 ఏళ్లకే పెన్షన్ అని మోసం చేశారని. ధ్వజమెత్తారు. జగన్ వాహనం కింద పడి సింగయ్య చనిపోవడం దురదృష్టకరమని, జగన్ ఇది గమనించక పోవడం బాధాకరమన్నారు.

**వైసీపీ ఉనికి కోసం బలప్రదర్శనలు :** వైసీపీ ఉనికి కోసం బలప్రదర్శనలు చేస్తుందని,జనం మరిచి పోతారని, తంటాలు పడుతుందన్నారు. కూటమి నిర్లక్ష్యం మీద పోరాటం చేసేది కాంగ్రెస్ మాత్రమే అన్నారు. ప్రతి నెల తాలి బజావో చేస్తున్నాం. మా పోరాటాలకు ఆంక్షలు పెడుతుంటారు. దీక్షలు చేస్తే భగ్నం చేస్తారు. హౌజ్ అరెస్ట్ లు చేస్తారు, వైసీపీకి ఒక న్యాయం..మాకు ఒక న్యాయం, జగన్‌కి దగ్గరుండి బలప్రదర్శనలు చేయిస్తున్నారు.మానవత్వం గురించి మాట్లాడే హక్కు (తరువాయి 4లో...)

# బంగారు బాల్యం యాప్ ఆధారిత సర్వేను పది రోజుల్లోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)



బంగారు బాల్యం యాప్ ఆధారిత సర్వేను పది రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయం నుంచి డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ సమస్యల బారిన పడే (వల్నరబుల్) చిన్నారుల గుర్తింపుతో



పాటు ఆధార్ కార్డుల రిజిస్ట్రేషన్ , బడి వయసు పిల్లలు అందరూ బడిలో ఉండేలా తీసుకోవలసిన చర్యలపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. యాప్ లో పొందుపరచిన వివిధ ప్రమాణాల ప్రకారం వల్నరబుల్ చిన్నారుల గుర్తింపు ప్రక్రియను 10 రోజుల్లోగా అన్ని మండలాల్లో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, (తరువాయి 4లో...)

# బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను పెంచి కొనుగోలు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 24)

బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను పెంచి కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులకు సూచించారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై మార్క్ ఫెడ్, వ్యవసాయశాఖ అధికారులు, ఎంపీడీవోలు మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. రైతుల నుంచి ప్రతి ఆకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందనే విషయాన్ని రైతులకు తెలియపరచాలని కలెక్టర్ అన్నారు. సీఎం యాప్ లో రైతుల పేర్ల నమోదు వేగంగా చేపట్టాలన్నారు. జిల్లాలో మూడు కేంద్రాలలో బ్లాక్ బర్లీ కొనుగోలు కొనసాగుతుందన్నారు. వీటిని ఎనిమిది కేంద్రాలకు విస్తరించాలని అందుకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని మార్క్ ఫెడ్ ఎడిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుకు 30 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు జరుగుతుందని, దీనిని 50 మెట్రిక్ టన్నులకు పెంచేందుకు ప్రతిపాదన తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులు సూచించారు. సీఎం యాప్ లో ఇంకొల్లు, యద్దనపూడి, మార్టూరు కు చెందిన రైతులు సుమారు 3000 మంది రిజిస్టర్ అయినారని, వీరి కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వారిని మ్యాపింగ్ చేయాలన్నారు. జిల్లాలో సుమారు 13 వేల మంది పొగాకు రైతులు ఉన్నారని, సీఎం యాప్లో 7 వేల 2వందల 70 మంది పేర్లు నమోదు చేసుకున్నారని ఆయన అన్నారు. యాప్ లో నమోదైన రైతుల దగ్గర నుండి పొగాకు కొనుగోలుకు తేదీలను కేటాయించడమైనదని ఆయన తెలిపారు. ఈనెల 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు 97 మందికి కొనుగోలుకు అవకాశం కల్పించినట్లు ఆయన అన్నారు. రైతులు వారికి కేటాయించిన తేదీల్లో మాత్రమే పొగాకును కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన అన్నారు. ఒకవేళ వారు వారికి కేటాయించిన తేదీల్లో తీసుకురాని యెడల వారికి మాన్యువల్‌గా కొనుగోలుకు అవకాశం కల్పించాలని ఆయన మార్క్ ఫెడ్ అధికారులకు సూచించారు. ఈ వీక్షణ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని మొట్టమొదటిసారిగా పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం 273.17 కోట్ల నిధులు మంజూరుకు అంగీకరించి, ఆ మొత్తంలో తక్షణమే 100 కోట్లు నిధులు విడుదల చేసిందని వారు తెలిపారు. పొగాకు కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు రైతులు ఖాతాలో జమవుతాయని వారు తెలిపారు. ఈ విషయాన్ని వివిధ ప్రచార సాధనాల ద్వారా రైతులకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. వచ్చే సంవత్సరం జిల్లాలో ఎక్కడా కూడా బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు ఆకర్షితులయ్యే విధంగా చర్యలు (తరువాయి 4లో...)



# మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తాం

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 24)




చేపల వేటకు ఆటంకంగా ఉన్న ఈపురుపాలెం కాల్వలో అడ్డురాళ్లను తక్షణమే తొలగిస్తామని, మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కాల్వను పూడ్చడానికి వేసిన రాళ్ళను తొలగించాలంటూ చేపల వేట నిలిపివేసి ఆందోళన నిర్వహిస్తున్న 9 గ్రామాలలోని మత్స్యకార ప్రతినిధులను కలెక్టర్ పిలిపించి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆ గ్రామాలలోని మత్స్యకారుల సమస్యలపై స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం ఆయన సుదీర్ఘంగా చర్చించారు. తదుపరి మత్స్యకారుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఈపురుపాలెం కాల్వ సముద్రంలోకి కలిసే చోట చేపల వేట నిషేధం ప్రకటించకముందు ఎలా ఉందో ప్రస్తుతం నీటి ప్రవాహం సాగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రకటించారు. 2,500 బోట్లపై 20 వేల కుటుంబాలు ఆధారపడి చేపల వేటతో జీవనం సాగిస్తున్నాయన్నారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన కాల్వ దారిని మళ్లించడానికి ఒక వ్యక్తి 500 టన్నుల ఇసుకను తొవ్వారని చెప్పారు. దీంతో పడవల రాకపోకలు నిలిచిపోయాయన్నారు. సముద్ర తీరం వద్ద వేసిన రాళ్ల వలన పడవల అడుగుభాగం దెబ్బతింటున్నాయని చెప్పారు. ఏడాదిన్నర క్రితం జరిగిన సంఘటనపై మత్స్యకారులు ఇప్పుడు ఆందోళన చేస్తున్నారని వివరించారు. వారి జీవనోపాధికి ఎలాంటి సమస్య రాకుండా చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కాల్వ సమీపంలో ఉన్న పట్టాదారుడు ఆ కాల్వను పూడ్చడం, వరద నీరు దిగువకు వెళ్లకుండా అడ్డుకోవడంపై కలెక్టర్ ఆరా తీశారు. తొమ్మిది గ్రామాలలోని మత్స్యకార కుటుంబాల జీవనోపాధికి సంబంధించిన కాల్వను పూడ్చడంపై విచారిస్తామన్నారు. కాల్వలో వరద ప్రవాహాన్ని అడ్డుకునేలా పూడ్చడంపై కమిటీని నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఆ కమిటీలో ఆర్డీవో, భూగర్భ గనులు, జల వనరులు, కాలుష్య నియంత్రణ మండలి, డీఎస్పీ, మత్స్య శాఖ అధికారులు, మత్స్యకార నాయకులు ఉంటారన్నారు. నెల రోజుల్లో సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని (తరువాయి 4లో...)



# 11 ఏళ్ల బీజేపీ పాలనలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

జగన్ లేదని,నిర్లక్ష్యాన్ని ప్రశ్నించే హక్కు తమకుందన్నారు. జగన్ పోరాటాలు అసెంబ్లీ వేదికగా చేయాలని సూచించారు.అసెంబ్లీ కి పోయే దమ్ము లేక బయట మాట్లాడుతున్నారన్నారు. తనకు జగన్ మీద మాట్లాడటం అజెండా కాదు కాదన్నారు.కాంగ్రెస్ పార్టీలో తనకు సూపర్ ఇమేజ్ అవసరం లేదన్నారు. కాంగ్రెస్ బలోపేతం మా ఏకైక అజెండా అని పేర్కొన్నారు.






# మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తాం

సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. ముందుగా సమగ్ర సర్వే నిర్వహించాలని, తీర ప్రాంతం పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఆక్రమించినట్లు తేలితే సీఆర్ జెడ్ చట్టం ఉల్లంఘన కింద చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన కాల్వ యథాతదంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మత్స్యకారులపై నమోదైన కేసులు తొలగిస్తామని హామీ ఇచ్చారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లడానికి ఆటంకంగా ఉన్న అన్ని పరిస్థితులను సరి చేస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. బోట్ల రాకపోకల పునరుద్ధరణకు చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. సి ఆర్ జెడ్ చట్టాన్ని ఉల్లంఘిస్తే వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు సంయుక్తంగా సర్వే, విచారణ, దర్యాప్తు చేస్తామన్నారు. అన్ని పరిస్థితులను సాయంత్రంకల్లా అదుపులోకి తెస్తామన్నారు. మత్స్యకారులు సహకరించాలని కోరారు. ఈపురుపాలెం కాల్వను పూడ్చడంపై విచారించి బాధ్యులపై చర్య తీసుకోవాలని మత్స్యకార ప్రతినిధులు రాజశేఖర్, నాగార్జున, ఆర్ ఎం శీలం కోరారు. కొందరు వ్యక్తులు స్వలాభం కోసం తీర ప్రాంతాలను ఆక్రమిస్తున్నారని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఘటనకు సంబంధించిన సమస్యలపై జిల్లా కలెక్టర్ కు మత్స్యకార ప్రతినిధులు వినతి పత్రాలను అందించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా, అనుబంధ శాఖల అధికారులు, మత్స్యకార ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను పెంచి కొనుగోలు వేగవంతం చేయాలి



తీసుకోవాలని వారు సూచించారు. రైతులు ఆందోళన చెందకుండా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలకు పొగాకు తీసుకువచ్చి నిరభ్యంతరంగా పొగాకును అమ్మ వచ్చని వారు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడ చెత్త కనిపించకుండా ఉండేందుకు జూన్ 21వ తేదీ నాటికి చర్యలు తీసుకోవాలని ఒక నిర్దిష్టమైన తేదీని నిర్ణయించడం అయినదని జిల్లా కలెక్టర్ మురళి తెలిపారు. ఎన్నో ఏళ్ల నుంచి మున్సిపాలిటీలో పేరుకుపోయిన చెత్తను జిందాల్ కు తరలించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన మండస్థాయి అధికారులకు సూచించారు. కొత్తగా వచ్చే చెత్తగను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలకు తరలించాలని, వాటిని ఎరువులు కింద తయారుచేసి అమ్మకాలు సాగించాలని అయన తెలిపారు. ఎక్కడైనా గ్రామాల్లో చెత్త కనపడినచో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, ఉప కలెక్టర్ లవన్న, జిల్లా కో–ఆపరేటివ్ అధికారి శ్యాంసున్, వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బంగారు బాల్యం యాప్ ఆధారిత సర్వేను పది రోజుల్లోగా పూర్తి చేయాలి

హాస్టళ్ళలోని విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వల్నరబుల్ పిల్లల వివరాలను ఇందులో నమోదు చేయాలని చెప్పారు. ఇతర ఆవాస ప్రాంతాలలోని ఈ విధమైన పిల్లలను మహిళా సంరక్షణ కార్యదర్శులు గుర్తిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా తమ పరిధిలో సర్వే పూర్తి అయ్యేలా ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సమన్వయంతో పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ఈ తరహా పిల్లలను గుర్తించే బాధ్యతను నోడల్ ఆఫీసరుగా ఒక టీచరుకు అప్పగించాలని ఆమె చెప్పారు. ఈ సర్వే పది రోజుల్లో పూర్తి చేయాలని, తర్వాత పది రోజుల్లోగా విద్యార్థులకు ప్రభుత్వం నుంచి, ఇతర దాతల నుంచి అవసరమైన ప్రయోజనం కల్పించేలా దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి తన పరిస్థితిని బట్టి అవసరమైన సహాయం అందేలా ప్రత్యేకంగా వ్యక్తిగత ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా ఆధార్ కార్డు లేని ఆరేళ్లలోపు పిల్లలు కూడా ఆధార్ కార్డులు పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. జనన ధ్రువీకరణ పత్రాలు లేని కారణంగా ఆధార్ కార్డులు పొందలేకపోతున్న వారిని గుర్తించి, ఈనెల 27వ తేదీన జనన ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు అర్హులతో దరఖాస్తు చేయించే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే జనన ధృవీకరణ పత్రాలు కలిగి ఉన్నవారికి వెంటనే ఆధార్ కార్డులు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. బడి వయసు కలిగిన పిల్లలు సుమారు 13వేల మంది ఇప్పటికీ బడి వెలుపల ఉన్నారని, వీరందరినీ తిరిగి పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే నెల ఒకటి, రెండు, మూడవ తేదీలలో జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ , ఫోక్సో చట్టం, లైంగిక వేధింపులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆమె స్పష్టం చేశారు. వారికి ఏ విధమైన సహాయం కావాలన్నా 1098 నంబరుకు ఫోన్ చేసే విషయంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ విధంగా వారి పుస్తకాలలో ప్రత్యేక స్టాంపు వేసేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల ప్రాంగణంలో బ్యానర్లు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక ఫిర్యాదుల పెట్టెను పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డిఇఓ కిరణ్ కుమార్, ఐసిడిఎస్ పిడి సువర్ణ, డిసిపిఓ దినేష్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మనాయక్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్సో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి , ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, నోడల్ ఆఫీసర్ గిరిధర్ శర్మ, ఎంపీడీవోలు, సిడిపివోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంఈఓలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు హాజరయ్యారు.

# పోలీసు కస్టడీకి వీరయ్య చౌదరి హత్య కేసు నిందితులు





కీలకంగా వ్యవహరించిన బోర్లగుంట వినోద్‌కుమార్, ఆళ్ల సాంబశివరావు అలియాస్ సిద్ధాంతి, గోళ్ల రుత్యేంద్రబాబు, ఓబిలి నాగరాజులను పోలీసు కస్టడీకి అనుమతించింది. ఏప్రిల్ 24న వీరయ్యచౌదరి హత్య జరిగింది. ఇందులో కీలక నిందితుడిగా భావిస్తున్న ముప్పా సురేష్ ఇప్పటికీ అజ్ఞాతంలోనే ఉన్నాడు. కేసు దర్యాప్తులో భాగంగా నిందితుల నుంచి మరింత సమాచారం రాబట్టాల్సి ఉందని దర్యాప్తు అధికారి, ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు కోర్టుకు తెలిపారు. ఒంగోలు తాలూకా పోలీసులు ముప్పవరపు వీరయ్యచౌదరి హత్య కేసులో జిల్లా జైలులో ఉన్న నలుగురు నిందితులను కోర్టు ఆదేశాల మేరకు ఎస్.ఐ. ఫణిభూషణ్ ఆధ్వర్యంలో కస్టడీలోకి తీసుకున్నారు. అనంతరం రిమ్స్‌లో వైద్య పరీక్షల అనంతరం వారిని విచారించేందుకు జిల్లా ఎస్పీ కార్యాలయానికి తరలించారు.

# శాంతియుత నిరసనలో పాల్గొన్న మహిళల పై దాడి కేసులో ఇద్దరు అరెస్టు

## ఎస్ఐ వి వేమన






(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 24)

ఇటీవలి టీవీ చానల్ చర్చ కార్యక్రమంలో రాజధాని ప్రాంతానికి చెందిన మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యానించడంతో రాష్ట్రవ్యాప్తంగా మహిళల్లో ఆవేదన నెలకొంది. ఈ నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఈనెల 11న పొదిలి పర్యటనను దృష్టిలో ఉంచుకుని కొంతమంది మహిళలు హరి హర డిజిటల్ స్టూడియో, బెస్తపాలెం బజారు సమీపంలోని రోడ్డుమార్జిన్ వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నారు. అయితే అదే సమయంలో జగన్ మోహన్ రెడ్డి దర్శి రోడ్డులో హెలిపాడ్ వద్ద దిగి, మార్కాపురం వైపుగా టొబాకో బోర్డు వద్దకు భారీ ర్యాలీగా ప్రయాణించారు. ఈ ర్యాలీ తమ నిరసన ప్రదేశం మీదుగా వెళ్లిన సమయంలో అందులో భాగమైన కొంతమంది అల్లరి మూకలు రాళ్లతో దాడికి పాల్పడి నిరసన తెలుపుతున్న మహిళలను గాయపరిచినట్లు ముల్లా ఖుద్దూస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటన పై పొదిలి పోలీస్‌స్టేషన్‌లో 51/25 నంబరుతో కేసు నమోదు కాగా, 189(2), 191(2), 132, 121(1), 109(1), 49 సెక్షన్లతో పాటు 190 బీఎన్ఎస్ ప్రకారం దర్యాప్తు ప్రారంభమైంది. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా పలువురిని పోలీసులు గుర్తించారు. తదనుగుణంగా బొతగుంట్ల గ్రామానికి చెందిన వెలిగండ్ల మండల వాసి సంగటి ఇస్సాకు ను సోమవారం అరెస్ట్ చేశారు. అలాగే అదే మండలానికి చెందిన ఎస్సీ కాలనీలో నివసించే యశపోగు ఎస్రాయలును మంగళవారం అరెస్ట్ చేశారు. వీరిలో కొందరు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చిత్రంతో ఉన్న ఫ్లెక్సీ పట్టుకుని, "ఎవ్వరైనా రాని తొక్కి పడేస్తాము" అనే వాక్యాలను గట్టిగా నినదిస్తూ, ఒక పథకం ప్రకారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి, శాంతియుత నిరసన తెలుపుతున్న మహిళల పై రాళ్ళు, చెప్పులతో దాడికి ప్రేరేపించినట్లు ఆయన అంతే గాక విధుల్లో ఉన్న పోలీసుల పై దాడికి యత్నించినట్లు కూడా తెలిపారు. పూర్తి ఘటనపై దర్యాప్తు కొనసాగుతుందని, ఘటనకు పాల్పడ్డ వారిని ఎంతటి వారైనా గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. శాంతియుత నిరసనలు వ్యక్తీకరించే హక్కును అపహరించేందుకు ప్రయత్నించే వారిని ఉపేక్షించబోమని వెల్లడించారు. ఈ కేసులో ఇంకా కొంత మందిని అరెస్టు చేయాల్సి ఉందని, త్వరలోనే మరికొన్ని అరెస్టులు ఉంటాయని ఎస్ఐ వి వేమన తెలిపారు.

# ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ కార్యదర్శిగా ఆకుమల్ల నాగ బ్రహ్మచారి

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 24)

ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి ఉత్తర్వులు ప్రకారం నియామకం జరిగిన ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ కార్యదర్శిగా హనుమంతునీపాడు మండలం నుండి ఆకు మల్ల నాగ బ్రహ్మచారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకంతో కనిగిరి ప్రాంతానికి పదవులు ఇచ్చినందుకు అధ్యక్షులు శ్రీనివాస కి, ప్రధాన కార్యదర్శి కుందుర్తి ఆంజనేయులు కి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి ప్రసాదుకి, వర్కింగ్ ప్రెసిడెంట్ విశ్వనాథచారిచారి,కోశాధికారి రాచర్ల శేఖర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫణిదపు సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# బోర్లగుంట వినోద్ కుమార్ ఇంట్లో పోలీసుల సోదాలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)

ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసు విచారణ వేగవంతంగా సాగుతోంది. సదరు కేసు విచారణ అధికారి ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ విజయ కృష్ణ, వారి సిబ్బంది కలసి కొప్పోలు రోడ్, డ్రీమ్ స్కూల్ దగ్గరలో ఉన్న బోర్లగుంట వినోద్ కుమార్ ఇంటిలో మంగళవారం సోదాలు నిర్వహించారు. బోర్లగుంట వినోద్ కుమార్ ఇంట్లో ముద్దాయిలకు సంబంధించి ఆర్థిక లావాదేవీలు, ముద్దాయిల మధ్య జరిగిన కమ్యూనికేషన్, కీలకమైన పత్రాలు, ఖాతాల పత్రాలు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు, రికార్డింగ్స్ వంటి పలు అంశాలను అధికారులు పరిశీలించారు. ఇంకా కేసుకు సంబంధించి మరిన్ని ఆధారాలు, నిందితుల సంబంధాలు వెలుగులోకి తీసుకురావడంపై పోలీసులు దృష్టి సారించారు.

# ఆక్రమణకు గురైన దేవాదాయశాఖ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 24)

అక్రమణకు గురైన దేవాదాయ శాఖ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో దేవాదాయ, మైనారిటీ సంక్షేమ భూముల పరిరక్షణకు రాష్ట్రస్థాయి,జిల్లాస్థాయి కమిటీలను ప్రభుత్వం నిర్ణయించిందని, జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆక్రమణకు గురైన దేవాదాయ ధర్మాదాయ శాఖ కు సంబంధించిన భూముల సర్వే చేపట్టారు. ఆయన తెలిపారు. ఈ సర్వేలో బాపట్ల పట్టణంలో బావన్నారాయన స్వామి గుడికి సంబంధించి 6 ఎకరాల 62 సెంట్లు, శ్రీ ఈస్టన్ చౌల్ట్రీ కి సంబంధించి 28 సెంట్లు స్థలము ఆక్రమణ గురి అయిందని ఆయన తెలిపారు. పర్చూరు మండలంలో శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి టెంపుల్ సంబంధించి 4 ఎకరాల 71 సెంట్లు, చీరాల మండలంలో శ్రీ మదన గోపాల స్వామి ఆలయానికి సంబంధించి 5 ఎకరాల 36 సెంట్లు, భట్టిప్రోలు మండలంలో శ్రీ విఠలేశ్వర స్వామి దేవస్థానం సంబంధించి 97 సెంట్లు, భూమి ఆక్రమణకు గురైందని తెలిపారు. ఈ ఆక్రమించిన స్థలంలో పక్కా గృహాల నిర్మాణం జరిగిందని దేవాదాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. స్థలాలను ఆక్రమించి ఇల్లు నిర్మించుకున్న వారిని పిలిపించి కార్డు ధర మేరకు లేక లీజు కు తీసుకొని ప్రభుత్వానికి డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏడి దేవదాయ శాఖ, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి, బాపట్ల మున్సిపల్ కమిషనర్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొల్లూరు మండలంలో శ్రీ సోమశేఖర్ స్వామి దేవస్థానం సంబంధించి 222 ఎకరాల 89 సెంట్లు, భట్టిప్రోలు లో శ్రీ నరేంద్ర స్వామి దేవస్థానానికి సంబంధించి 62 ఎకరాల 31 సెంట్లు, బట్టిప్రోలు లో శ్రీ వరదరాజు స్వామి దేవస్థానం సంబంధించి 81 ఎకరాల 42 సెంట్లు ఆక్రమణకు గురైనయని, స్థలంలో రైతులు సాగు చేసుకుంటున్నారని దేవాదాయ శాఖ అధికారులు కలెక్టర్కు వివరించారు. ఈ విషయమై ఆర్ఓఆర్ కింద కేసు నమోదుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సూర్య ప్రకాష్ రావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, పురపాలక సంఘ కమిషనర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చేసే ఉద్యోగంలో వెసులుబాటు లేక సచివాలయ ఉద్యోగస్తులు అసంతృప్తి

## పారదర్శకంగా బదిలీలు చేపట్టాలని కోరుతున్న ఉద్యోగులు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జూన్ 24)**

రాష్ట్ర ప్రభుత్వం వార్డు సచివాలయ ఉద్యోగులకు వెసులుబాటు కల్పించడంపై గ్రామ సచివాలయ ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమకు కూడా ఇదే తరహాలో అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఒకే శాఖకు చెందిన ఉద్యోగుల విషయంలో రెండు రకాల నిబంధనలు సరికాదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సచివాలయాలకు కూడా సొంత మండలాల్లో పనిచేసే అవకాశం కల్పించాలని కోరుతూ యర్రగొండపాలెం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన సచివాలయల సిబ్బంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఓ5కి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ మంగళవారం మండల అభివృద్ధి అధికారి బండారు శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం సచివాలయ సిబ్బంది మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నెం.5లో లోకల్ మండలంలో పోస్టింగ్ లేదు అనే అంశాలను పున:పరిశీలించాలని కోరారు. గత 6 సంవత్సరాలుగా వృద్ధులు, అనారోగ్యం అయిన తల్లిదండ్రులతో, భార్య పిల్లలు వారి స్కూల్స్ రీత్యా సొంత మండలంలో స్థిరపడి ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో చాలీచాలని జీతంతో పక్క మండలాలకు వెళ్లి ఉద్యోగం చేయాలంటే అన్ని విధాలుగా కష్ట తరం అవుతుందని కోరారు. లోకల్ మండలంలో ఉండటం వల్ల పెన్షన్ పంపిణీ కొరకు ఉదయాన్నే 6 గంటలకు వెళ్లి పెన్షన్ ఇచ్చే వాళ్ళం ఏవైనా సర్వేలు ఉన్నప్పుడు సర్వర్ పనిచేయకపోవడం వల్ల రాత్రులు 8, 9 గంటల వరకు పని చేసేవాళ్ళమన్నారు. మండలాలు మార్చటం వల్ల అన్నిరకాలుగా ఇబ్బంది పడవలసి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన ప్రకారం పక్క మండలంలో ఏవైనా గ్రామాలు ఎంచుకోవాలి అంటే రాజకీయంగా పలుకుబడి ఉన్న వాళ్ళకి తప్ప సామాన్యులకు పనులు జరగటం లేదని పెర్కోంటున్నారు . పక్క మండలాల గ్రామ నాయకులను ఏ గ్రామం వాళ్ళని ఆడిగిన వాళ్ళకి సంబంధించిన వాళ్ళని తెచ్చుకుంటున్నాం అని ఎక్కడ ఖాళీ లేదు అని చెప్పున్నారని. ఇలా ఉంటే బయటి ఊరి నుండి నుండి వచ్చిన వాళ్ళు ఏ రాజకీయ బలం లేని వల్ల పరిస్థితి ఎంటి అని పలువురు వాపోతున్నారు. బదిలీలలో రాజకీయ ప్రమే యం లేకుండా జిల్లా అధికార యంత్రాంగం ద్వారా పారదర్శకంగా బదిలీలు నిర్వహించాలి అని కోరుతున్నారు. కాగా ఇటీవల సచివాలయ ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలు ప్రభుత్వం విడుదల చేసిన సంగతి తెలిసిందే. 2025, మే 31 నాటికి ఐదేళ్ల సర్వీస్ పూర్తి చేసిన వారిని తప్పని సరిగా బదిలీ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉద్యోగికి స్వస్థలంలో లేదా సొంత మం డలంలో కానీ పోస్టింగ్ ఇవ్వకూడని ఆదేశాలు జారీ చేసింది. భార్యాభర్తలు ప్రభుత్వ ఉద్యోగులు అయితే ఒకే చోట పోస్టింగ్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. అయితే 5 ఏళ్ల కాలం పూర్తికాని ఉద్యోగులు వ్యక్తిగత అభ్యర్థన మేరకు బదిలీకి అర్హులుగా నిర్ణయించింది. కానీ ప్రభుత్వం నిర్ణయంపై వార్డు సచివాలయ ఉద్యోగుల నుంచి వ్యతిరేకత రావడంతో తాజాగా వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అదే వెసులు బాటును గ్రామ, సచివాలయాలకు కూడా కల్పించాలని సిబ్బంది నిరసిస్తున్నారు. ఈ కార్యాక్రమంలో మండలం లోని పలు గ్రామాలకు చెందిన సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ వెంకట మురళిని కలిసిన జిల్లా ప్రణాళిక అధికారి ఏ షాలెమ్ రాజు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 24)**

జిల్లా ప్రణాళిక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఏ షాలెమ్ రాజు జిల్లా కలెక్టర్ జె వెంకటమురళిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఇప్పటివరకు ఇక్కడ సిపిఓగా పనిచేసిన కె శ్రీనివాసరావు విశాఖపట్నం జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సత్యసాయి జిల్లాలో పనిచేస్తున్న షాలెమ్ రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ప్రణాళికశాఖలోని అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## రైతులకు సబ్సిడీ పథకాలపై అవగాహన

పొటో నెం. 13

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 24)**



మండలంలోని చెరుకూరు, ముండ్లమూరువారి పాలెం గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయాధికారి వి.రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వి.రాము మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మంగళ, బుధ వారాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని,వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు శాస్త్రవేత్తలు అందరూ ఒకే వేదిక మీదకు వచ్చి రైతులకు ప్రభుత్వ పథకాలు మరియు సబ్సిడీలు, అవగాహన కల్పించి , సాంకేతిక సమాచారం అందించి, క్షేత్ర స్థాయిలో తక్షణం పరిష్కారం సూచించడమే దీని యొక్క ఉద్దేశం అని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ నుండి రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు జనములు 80 క్వింటాలు అందుబాటులో ఉన్నాయని పూర్తి ఖరీదు కేజీ రూ.109 రైతు కట్టవలసినది 50శాతం రాయితీతో రూ 54.50 అని, కావల్సిన రైతులు మీ సంబంధిత రైతు సేవా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకుని నగదు చెల్లించి తీసుకోవచ్చని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువులైన జనుము, జీలుగ మరియు పిల్లిపేసర వేసుకొని, పూత సమయంలో భూమిలో కలియదున్నడం వలన భూసారం వృద్ధి చెంది, కర్బన శాతం పెరిగి భూమి గుల్ల బారి, నీటిని పిలుచుకొనే గునం పెరుగుతుందని, పైర్లు ఆరోగ్యంగా పెరిగి అధిక దిగబడి పొందవచ్చునని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద మీ పేర్లు ఈ కేవైసి చేసుకొన్న రైతులు అందరికీ రూ.7000 మీ బ్యాంకు ఖాతాలకు జమ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకూరు గ్రామ వ్యవసాయ సహాయకులు బివి ప్రేమ చంద్, వ్యవసాయ విస్తరణాధికారి ఈ సుధీర్, ముండ్లమూరివారి పాలెం పంచాయతీ సెక్రెటరీ ఈ శిరీష, పశువైద్య సహాయకారి షేక్ శాన్విన్, ఉప సర్పంచ్ ఎం వెంకటేశ్వర్లు, రెండు గ్రామాల పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## వీరభద్రపురం, మొగలపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జూన్ 24)**

వీరభద్రపురం, మొగలపల్లి గ్రామంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్, ప్రకృతి వ్యవసాయ డిపార్ట్మెంట్ వారు కలిసి నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో రైతులతో నిర్వహించిన సమావేశం నందు మండల వ్యవసాయ అధికారి కె నీరజ మాట్లాడారు. రైతులు ఈ ఖరీఫ్ సీజన్ లో వేయబోయే పంటల గురించి భూసారము, అందులో పోషకాల గురించి, ఆర్గానిక్ కార్బన్, నైట్రోజన్, ఫార్మ్యాడ్ మెన్యూరు, వర్మీ కంపోస్ట్ మొదలగు పోషక విలువల గురించి వివరంగా తెలిపారు. విత్తన శుద్ధి చేసిన విత్తనాలు విత్తుకోవడం వల్ల వచ్చే లాభాలను, ప్రధాన పంటలలో అంతర పంటలు వేసుకొని అదనపు ఆదాయము పొందుతూ మంచి దిగుబడి వచ్చే విధంగా అవగాహన కల్పించారు. వీరభద్రపురం వెంకటేశ్వర్లు వంగ పంటను పరిశీలించారు. పంటలో కాయతొలుసు పురుగు కి దశపరిని కషాయం గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె నీరజ, ఏపీసీఎన్ఎఫ్ పొట్టయ్య, ధనేశ్వర్ నాయక్, ఎంటీ వీఏఏ మద్దయ్య, ఎంటీ వీఏఏ (కె.రమేష్ బాబు, ఎస్.జాషువా), యూనిట్ ఇన్చార్జి, ఐసీఆర్‌పీఎస్, రైతులు పాల్గొన్నారు.



## పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించిన ఎస్ఐ మాధవరావు





**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 24)**

మండలంలోని మెరవారి పల్లి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని ఎస్ఐ మాధవరావు మంగళవారం రాత్రి చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాధవరావు మాట్లాడుతూ గ్రామాలలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే కొత్త వ్యక్తులు గ్రామంలో సంచరిస్తున్నట్లు అనుమానం వెంటనే పోలీసు వారికి సమాచారాన్ని తెలియజేయాలని తెలిపారు. ప్రజల ప్రభావిత సమస్యలపై అవగాహన కల్పించి రెచ్చగొట్టకుండా అప్రమత్తంగా ఉండేలా సూచించారు.

## 5న జాతీయ లోక్ అదాలత్

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 24)**



జాతీయ లోక్ అదాలత్ జూలై 5వ తేదీన జరగబోయే సందర్భంగా మార్కాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ తరఫున మార్కాపురం కోర్టుల పరిధిలోని ఆరు మండలాల పోలీస్ అధికారులకు సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అధ్యక్షులు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి యం బాలాజీ మాట్లాడుతూ కక్షిదారులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకునేలా పోలీస్ అధికారులు తగిన చర్యలు చేపట్టవలసినదిగా తెలియజేశారు.ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలు కక్షలు వీడి సామరస్య పూర్వకముగా తమ కేసులను రాజీ చేసుకుని, పల్లెలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పవలసిన ఆవశ్యకతను తెలియజేశారు.హెల్మెట్లు తప్పనిసరిగా వాడవలసినదిగా ద్విచక్ర వాహన దారులకు అవగాహన కల్పించవలసినదిగా తెలియజేశారు. ఇరు పార్టీలు పరస్పరం ఒకరి మీద మరొకరు ఆవేశంలో పెట్టుకున్న కేసులను రాజీ చేయడానికి ఈ జాతీయ లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఎక్కువ క్రిమినల్ కేసులు రాజీ చేయడం ద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందని కావున, కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ తమ కేసులను రాజీ చేసుకోవలసినదిగా తెలియజేశారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులు,చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు,బ్యాంకుల ప్రీ లిటిగేషన్ కేసులు, బిఎస్ఎన్ఎల్ ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించుకోవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణం, త్రిపురాంతకం, వై పాలెం ఇన్స్పెక్టర్లు, అలాగే ఆరు మండలాల సబ్ ఇన్స్పెక్టర్లు, కోర్టు కానిస్టేబుల్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్ అవేర్‌నెస్ ప్రోగ్రాం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 24)**

మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలనందు మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ జి ఎల్ సుధారాణి , అధ్యక్షతనలో నార్కోటిక్ డ్రగ్స్, ఈగల్ క్లబ్ నందు డాక్టర్ బి.ఎస్.పి కుమార్, సి హెచ్ వెంకటేశ్వర్లు యాంటీ నార్కోటిక్ డ్రగ్స్, హెరాయిన్ వంటిడ్రగ్స్ వలన కలిగే నష్టాలు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, గంజాయి వాడిన వారి జీవితము అంధకారం అవుతుందని, డ్రగ్స్ వినియోగించిన వారిని, అమ్మిన వారిని,చూసినవారు పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయాలని మాట్లాడారు. విద్యార్థిని, విద్యార్థులు వాటికి దూరంగా ఉండవలెనని ప్రిన్సిపాల్ మాట్లాడినారు. ఆంగ్ల అధ్యాపకులు డి.ఎస్పి కుమార్ , చరిత్ర అధ్యాపకులు వారి ఇరువురు విద్యార్థులు గురించి, మంచి నడవడిక కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. ఎవరన్నా ఉపయోగిస్తున్నప్పుడు వారు చూసిన వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి విద్యార్థిని,విద్యార్థులు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ పాల్గొన్నారు.

## మండల వైసీపీ అధ్యక్షుడిగా పోరెడ్డి చెంచిరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 24)**

మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పోరెడ్డి చెంచిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి ఆయనకు ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా చెంచిరెడ్డి మాట్లాడుతూ తనను మండల పార్టీ అధ్యక్షులుగా నియమించిన నియోజక వర్గ పార్టీ ఇంచార్జి అన్నా రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. మండలంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొని వస్తానని మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి చెంచిరెడ్డి అన్నారు.

## తిప్పాయపాలెం, చింతగుంట గ్రామాల్లో పొలం పిలుస్తుంది





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 24)**

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా విత్తనాలను ఏ విధంగా విత్తుకోవాలి వేసిన పైరుకు ఇన్సూరెన్స్ ఏ విధంగా ప్రీమియం చెల్లించాలి, వేసుకోబోయే పైరులో ఎటువంటి మెళు కువలు, తగు జాగ్రత్తలు తీసుకోవాలి వంటి పలు అంశాలపై మార్కాపురం ఏ. ఓ బుజ్జి బాయ్ రైతులకు వివరించారు. మంగళవారం మండలంలోని తిప్పయాపాలెం, చింతకుంట గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయ్ నిర్వహించారు. ఏఓ బుజ్జి బాయ్ మాట్లాడుతూ కౌలుకు సాగుచేసే రైతులు వీఆర్వోను సంప్రదించి కౌలు పత్రం తీసుకోవాలన్నారు. చింతకుంట లోని అనిల్ ఫర్టిలైజర్ షాపు , జై కిసాన్ ఆగ్రో ఏజెన్సీ షాపు లని తనిఖీలు చేసి వారికి తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిప్పా యపాలెం వీఎఏ శివ శంకర్ నాయక్, చింతకుంట విఎఏ వెంకటేశ్వర రెడ్డి, ఆయా గ్రామాల్లో రైతులు పాల్గొన్నారు.

## చదువుకోవాలి గాని చదువును కొనకూడదు

### పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన బండ్రెడ్డి రజని



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 24)
బాపట్ల పట్టణంలోని ఆంధ్ర కేసరి నగర్ ఎలిమెంటరీ స్కూల్‌లో బండ్రెడ్డి రజని ప్రభుత్వ పాఠశాలలోని పేద పిల్లలకు నోట్ బుక్స్, పెన్స్ అందజేశారు. అనంతరం పిల్లలకు రజని బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి



పేరు తేవాలని, క్రమశిక్షణగా ఉండాలని, సేవా దృక్పథం అలవార్చుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని, దాని కోసం మంచి ఆహారం తీసుకోవాలని తెలిపారు. అలాగే దేశ భక్తి కలిగి ఉండాలని చదువుకోవాలి గాని చదువు కొనకూడదని ఉపాధ్యాయులు చెప్పిన మాటలు విని చక్కని దారిలో నడవాలని కూడా పిల్లలతో అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్‌లు కల్పించాలి



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 24)
సచివాలయ ఉద్యోగులు బదిలీల్లో భాగంగా కొండపి మండలంలోని సచివాలయ ఉద్యోగులందరూ స్థానిక సచివాలయాలకి బదిలీ చేయాలంటూ, ఐదేళ్లు కలిగిన ప్రతి సచివాల ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలని కొండపి మండల 19 పంచాయతీల సచివాలయ ఉద్యోగులు కొండపి ఎంపీడీవో రామాంజనేయులు వినతి పత్రం అందించారు.

## విత్తన దుకాణాల పై ఆకస్మిక తనిఖీలు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 24)
మండల వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో పత్తి విత్తన దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. మంగళవారం నాడు మాచర్ల పట్టణంలోని నిషేధిత పిటి త్రి పత్తి



విత్తనాలపై తనిఖీలు నిర్వహించడం జరిగింది. పలు పార్సిల్ కార్యాలయాలు విత్తన దుకాణాలను తనిఖీ చేయగా ఎక్కడ కూడా బిటి త్రీ పత్తి విత్తనాలు పట్టుబడలేదు. మండల వ్యవసాయ అధికారి మాచర్ల వారు విత్తన నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపించడం జరిగింది. నిషేధిత బిటి త్రీ పత్తి విత్తనాలు పట్టణంలో ఏ దుకాణాలలో కూడా అమ్మకాలు జరగడం లేదు అని తెలియజేయడం జరిగింది. ఎవరైనా దుకాణదారులు బీటీ త్రీ ప్రతి విత్తనాలు అమ్మినట్లయితే వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి హెచ్చరించారు.

# ఈవ్‌టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై చర్యలు

### ఈవ్ టీజింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, బైక్ రేసింగ్, ట్రిపుల్ రైడర్‌ల పై స్పెషల్ డ్రైవ్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)
ఈవ్‌టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ఈవ్ టీజింగ్‌కి అడ్డుకట్ట వేసే ఉద్దేశ్యంతో సోమవారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఒంగోలు టౌన్ పరిధిలోని ప్రధాన కూడళ్లు, కాలేజీలు, పాఠశాలల వద్ద పోలీసు బృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఈవ్ టీజింగ్ పాల్గొన్న 40మంది యువకులను గుర్తించి, ఒంగోలు 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించి, ఈ సందర్భంగా యువతకు ఈవ్ టీజింగ్ వల్ల వచ్చే నష్టాలు, భవిష్యత్తుపై ప్రభావం, చట్టపరమైన చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా



ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, వెంబడించడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలు చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈవ్ టీజింగ్ వలన వ్యక్తిగత మనోస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉంటాయని, ఇటువంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ హెచ్చరించారు. యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. అలాగే రాత్రి సమయంలో మద్యం సేవించి వాహనాలు నడిపేవారు, అధిక శబ్దంతో మాడిఫైడ్ సైలెన్సర్లు వాడుతూ బైక్ రేసులు నిర్వహించే ఆకతాయిలపై ప్రత్యేక దృష్టి సారించారు. సోమవారం రాత్రి నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 20 వాహనాలను సీజ్ చేశారు. వీటిలో 12 వాహనాలు డ్రంకెన్ డ్రైవింగ్, మిగిలిన 8 ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ కేసులలో సీజ్ చేయబడ్డాయి. ఈ స్పెషల్ డ్రైవ్‌లో డీఎస్పీ ఒంగోలు ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ విజయకృష్ణ, ఒంగోలు 1 టౌన్ సిఐ నాగరాజు, ఒంగోలు 2 టౌన్ సిఐ ఎం శ్రీనివాసరావు, ఎస్ఐలు సాంబ శివరావు, ఫణిభూషణ్, ఫిరోజ్, పున్నారావు, అజయ్, నాగమల్లేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



# మల్లవరం, అక్కచెరువు గ్రామాల్లో పొలం పిలుస్తుంది

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 24)
మండలంలోని మల్లవరం, అక్కచెరువు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పచ్చిరొట్ట విత్తనాలు అయినటువంటి జీలుగ, జనుము 50% రాయితీ కింద ఇస్తున్నామని అలాగే కంది విత్తనాలు 30% సబ్సిడీ కింద ఇస్తున్నామని కావలసిన రైతులు రైతు సేవా కేంద్రంను సందర్శించి రైతులు తమ పేర్లను నమోదు చేయించుకోవాల్సిందిగా తెలిపారు.



రైతు చెల్లించవలసిన ధర జీలుగ 10 కేజీ రూ.615, జనుము 10 కేజీ రూ.545, కందులు 4 కేజీ రూ.306.60, కౌలుకి సాగు చేసుకునే ప్రతి రైతు కూడా తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రం కార్డ్స్ తీసుకోవాలని తెలిపారు. ఈ పంట సాగు హక్కు పత్రాలను గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పొందాలని అలానే ఈ కార్డులు 11 నెలలు మాత్రమే కాల పరిమితి కలిగి ఉంటాయన్నారు. యజమాని రైతులకి ఎలాంటి నష్టం జరగదని తెలిపారు.

**కౌలు కార్డు ఉపయోగాలు :** ఈ పంట నమోదు, అతివృష్టి అనావృష్టి సమయంలలో పంట నష్టపరిహారం ఇన్సూరెన్, అదేవిధంగా పం పండించిన పంటలను మద్దతు ధరకి అమ్ముకోవడానికి, సబ్సిడీ ద్వారా విత్తనాలు పొందడానికి ఈ పంట సాగు హక్కు పత్రాలుపత్రం ఉపయోగపడుతుందని వివరించారు. పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ గొర్రెలు ,మేకలలో నట్టల నివారణ కార్యక్రమం 26 నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. పశు భీమా పథకం గురించి తెలియచేసి రైతులు అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ మౌలాలి ఆయా గ్రామ రైతు పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటరు జాబితా పై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)
పారదర్శకమైన ఓటరు జాబితాలను రూపొందించడంలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ పేర్కొన్నారు. బిఎల్ఓ యాప్ నిర్వహణ, ఓటర్ జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ తదితర అంశాలకు సంబంధించి ఎన్నికల సంఘం





జారీచేసిన మార్గదర్శకాలపై మంగళవారం ఒంగోలు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఈఆర్‌ఓలు, ఎఈఆర్‌ఓలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం జారి చేసిన మార్గదర్సకాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకొని క్షేత్ర స్థాయిలో బిఎల్‌ఓలకు అవగాహన కల్పించడంతో పాటు ఓటర్ జాబితా రూపకల్పన, బిఎల్‌ఓ యాప్ నిర్వహణ, రేషనలైజేషన్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా కచితంగా అమలు జరిగేలా ఈఆర్‌ఓలు, ఎఈఆర్‌ఓలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తొలుత బిఎల్‌ఓ యాప్ నిర్వహణ, ఓటర్ జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ పై కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈఆర్‌ఓలకు, ఎఈఆర్‌ఓలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డీఓలు లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, ఈఆర్‌ఓలు కుమార్, సత్యనారాయణ, జిల్లాలోని ఎఈఆర్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆందోళన విజయవంతం



## బాపట్లలో మత్స్యకారుల ధర్నా మానవహారం ర్యాలీ
## ప్రజా సంఘాలు, మత్స్యకారులతో చర్చించిన కలెక్టర్
## అధికారులు అలసత్వంపై ఆగ్రహం
## సమగ్ర విచారణకు ఆదేశం
## మత్స్యకారుల ఆందోళన తాత్కాలిక విరమణ










(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 24)
సముద్ర తీరం భూ కబ్జాలపై, అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్స్ పై, అక్రమ అసైన్డ్ భూముల పంపిణీ పై సమగ్రంగా దర్యాప్తు చేసి మత్స్యకారులకు వేటకు ఇబ్బందులు లేకుండా సముద్ర ముఖ ద్వారంను తాత్కాలికంగా పునరుద్ధరణ చర్యలు తక్షణమే చేపడతామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రకటించారు. మత్స్యకారులపై నమోదైన కేసులను ఎత్తివేస్తామని, అక్రమాలకు పాల్పడిన ప్రైవేట్ వ్యక్తులపై చేస్తామని, విచారణ అనంతరం నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు చేపడతామని, కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ జిల్లాస్థాయి కమిటీలోని వివిధ శాఖల అధికారులను నెల రోజుల లోపల సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వవలసిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ మీడియా ముందు ప్రకటించారు.

మత్స్యకారులు ప్రజాసంఘాలతో కలెక్టర్ చర్చులు సఫలం

మంగళవారం ఉదయం మత్స్యకారులు ప్రజాసంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా రెండు గంటలపాటు కలెక్టర్ జరిపారు. చర్చల సందర్భంగా మత్స్యకారులు ప్రజా సంఘాలు పలు అంశాలను కలెక్టర్ సృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ సి మౌత్, షెల్టర్ బెడ్స్ విధ్వంసం, సముద్ర తీరం కబ్జా, మత్స్యకారులపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల వేధింపులు విషయమై మత్స్యకారులు కలెక్టర్ కు విన్నవించారు. మత్స్యకారులు వినతి పత్రం లో పేర్కొన్న 10 అంశాలను పరిశీలించిన కలెక్టర్ సానుకూలంగా స్పందించి వరుస క్రమంలో అన్ని అంశాలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మత్స్యకారులు తమ ఆందోళనను తాత్కాలికంగా నిర్మిస్తున్నట్లు ప్రకటించారు. చర్చల సందర్భంగా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ తుషార్ డూడి , బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, చికిరాల రూరల్ సిఐ శేషగిరిరావు, ఈపురుపాలెం ఎస్సై ఎ.చంద్రశేఖర్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాపట్ల పట్టణంలో ర్యాలీ, ధర్నా, మానవహారం

పది గ్రామాల మధ్య కారులు జిల్లా కలెక్టర్ ను కలిసే ముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టిన రెండు వందలమంది పైగా మత్యకారులు పాత బస్టాండు సెంటర్లో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళుతూ ఆర్టీసీ బస్టాండ్ జంక్షన్ లో మానవహారం నిర్వహించారు. శ్రీ భ్రమరా ఇన్ఫ్రా ఎండి గల్లా రామచంద్రరావు, రిసార్ట్ యజమాని బుర్ల వెంకటరావును అరెస్టు చేయాలని, మత్స్యకారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని, సముద్రం మా జన్మ హక్కు అని, సి మౌత్, షెల్టర్ బెడ్స్ పునరుద్ధరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టర్ కార్యాలయం వరకు మత్స్యకారులు ర్యాలీ నిర్వహించారు. సోమవారం రాత్రి నుండి స్థానిక ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు పోలీసులు మత్స్యకార గ్రామ పెద్దలపై పెద్ద ఎత్తున ఒత్తిడి చేస్తూ ఆందోళన విరమించాలని, 20 మంది ప్రతినిధులు మాత్రమే కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాలంటూ అప్రకటిత నిర్బంధం అమలు చేసినప్పటికీ, వందలాదిమంది మత్స్యకారులు, మహిళలను బాపట్లకు రానీయకుండా పోలీసులు అడ్డుకోవడం పై ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ తో చర్చలు జరిపిన వారిలో హైకోర్టు న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ ఫిషర్మెన్ జేఏసీ చైర్మన్ సైకం రాజశేఖర్, జర్నలిస్ట్ ఎన్. నాగార్జున రెడ్డి, చీరాల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి ప్రతినిధి శీలం రవికుమార్, సిపిఎం నాయకులు ఎన్. బాబురావు , కొండయ్య, కృష్ణమోహన్, కోలాట శ్రీనివాసరావు, శరత్, బీసీ ఫెడరేషన్ ఊటుకూరి వెంకటేశ్వర్లు, ఆలిడియా బిఎస్పి కోఆర్డినేటర్ బి.పరంజ్యోతి, కోటేశ్వరరావు, బిఎస్పి గుదె రాజారావు, జై భీమ్రావు భారత్ పార్టీ పర్రె కోటయ్య, మత్స్యకార గ్రామ పెద్దలు ఎర్రి పిల్లి రమణ, పిక్కి శామ్యూల్, చొక్కా రాంబాబు, పిక్కి దేవుడు, పిక్కి సంతోష్, కాటం గారి జీవరాజు, సున్నపు పోలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఒక్కరూ చదువుకు దూరం కాకూడదనే తల్లికి వందనం

## మార్కాపురం ఎమ్మెల్యే సతీమణి కందుల వసంత లక్ష్మి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 24)
ప్రతి పేద విద్యార్థి చదువుకునేందుకు పేదరికం అడ్డు రాకూడదనే ఉద్దేశంతో తల్లికి ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని ప్రవేశపెట్టి మహిళల మోకాల్లో సంతోషాన్ని నింపిన చంద్రబాబు నాయుడుకు పాలాభిషేకం చేయడం ఎంతో సంతోషంగా ఉందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంత లక్ష్మి పేర్కొన్నారు. పట్టణంలోని 34 వనాలుగవ వార్డు నందు టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ చిలకపాటి చిన్న ఆధ్వర్యంలో మున్సిపల్ ప్రాథమిక పాఠశాల (లూధరన్) నందు నిర్వహించిన సీఎం చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో ఆమె ముఖ్యాతిథిగా పాల్గొని తల్లికి వందనం పొందిన తల్లులు విద్యార్థులతో కలిసి ఆమె కేక్ కట్ చేసి, అనంతరం సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 34 వ వార్డు కౌన్సిలర్ చిలకపాటి భవాని, మాజీ కౌన్సిలర్ చెవుల రంగయ్య, టౌన్ మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు పూసల లక్ష్మీదేవి, సెక్రటరీ పఠాన్ భాను, విద్యార్థి తల్లులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## నూతన డిప్యూటీ డిఈఓని సన్మానించిన పొదిలి ఆల్ఫా సిబ్బంది



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 24)
నూతన డిప్యూటీ డిఈఓగా నియమితులైన పొదిలి మండల విద్యాశాఖ అధికారి మామిళ్ళపల్లి శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం స్థానిక ఎంఆర్‌సి భవన్‌లో ఆల్ఫా విద్యా సంస్థల ప్రిన్సిపల్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెల్లంపల్లి నజీర్ పాల్గొన్నారు.

## పెద్ద కండ్లగుంట, జాల గ్రామల్లో పొలం పిలుస్తుంది




(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 24)
ఈ నెల 24వ తేదీ కొండపి మండలం పరిధిలోని పెద్ద కండ్లగుంట, జాల గ్రామల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి మాల్యాద్రి అధ్యక్షత వహించి కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా రైతులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ 2025 కి క్రాప్ ఇన్స్యూరెన్స్ సంబంధించి విధి విధానాలు ప్రభుత్వం విడుదల చేసింది అని తెలిపారు. ఇందులో భాగంగా పీఎంఎఫ్‌బీవై (పంట కోతల ఆధారిత ఇన్స్యూరెన్స్) దీని క్రింద ఆరు రకాల పంటలు అనగా పంటలు వరి కంది, నువ్వులు, మినుములు, సజ్జలు, మిరప పంటలకు, ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ ఇన్స్యూరెన్స్ (వాతావరణం ఆధారిత ఇన్స్యూరెన్స్) ఇందులో రెండు రకాల పంటలు ప్రత్తి ,వేరు శనగకు, ఇన్స్యూరెన్స్ వర్తించబడు తుందన్నారు. కొండపి మండల పరిధి లోనీ రైతు సోదరులందరూ తమ యొక్క ఆధార్ కార్డు,పాస్ బుక్,పంట నమోదు పత్రం,కౌలు రైతులు , కౌలు రైతు కార్డు తీసుకొని మీ సేవ కేంద్రంలో ప్రభుత్వం వారు నిర్ణయించిన రుసుమును చెల్లించి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని తెలిపారు. కొండపి మండల పరిధిలో రైతులు సాగు చేయు పంటల వివరాలు, ప్రభుత్వం నిర్ణయించిన రుసుము ఎకరానికి, కంది రూ.430, వరి రూ.860, మిరప రూ.4,500, మినుము రూ.205, నువ్వులు రూ.180లు చెల్లించి తమ పేర్లను క్రాప్ ఇన్స్యూరెన్స్ పథకం కింద నమోద చేయించుకోలేసిందిగా రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్‌కే మహేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి యూనిఫాం, విద్యార్థి మిత్ర కిట్‌తో హాజరు కావాలి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జూన్ 24)
మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం, బ్యాగ్, బెల్టు, పుస్తకాలు, షూ, డిక్షనరీలు పంపిణీ చేయటం జరిగిందని ఎంఈఓ ఆంజనేయలు తెలిపారు. యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన "విద్యార్థులతో ముఖాముఖి" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన యంఇఓ మాట్లాడుతూ కొద్ది మంది విద్యార్థులు నూతన యూనిఫామ్ కుట్టించుకుని చాలా అందంగా తయారై పాఠశాలలకు వచ్చారని వారిని అభినందించారు. ఉపాధ్యాయులను అభినందిస్తూ ఉపాధ్యాయుల చక్కని చొరవతోనే విద్యార్థులు వెంటనే యూనిఫామ్ కుట్టించు కున్నారని, ప్రతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో పాటు తరగతి ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక దృష్టి పెట్టి వచ్చే నెలలో జరిగే మెగా పేరెంట్స్ సమావేశం నాటికి కొత్త యూనిఫామ్, 100% కిట్లతో విద్యార్థులు హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రతి పాఠశాల పరిధిలో ఇంటింటికి బడిబాట నిర్వహించి అంగన్ వాడీలు , తల్లిదండ్రుల కమిటీ సభ్యుల తో కలసి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచుటకు కృషిచేయాలని , ప్రభుత్వ పాఠశాలల పథకాలు , ఉపయోగాలు వివరించాలనీ పిలుపునిచ్చారు. ఎంఈవో మల్లు నాయక్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనపథకం అమలు , పరిశుభ్రతా కార్యక్రమాలలో మండలం ఆదర్శంగా వుండేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని ముందుగా యూనిఫామ్ కుట్టించుకున్న చిన్నారులను బహుమతులతో అభినందించారు. కార్యక్రమంలో యంఇఓలతో పాటు ప్రధానోపాధ్యాయులు ఖాసీంగారు వెంకటేశ్వర్లు, నాగరాణి, ఉపాధ్యాయులు వీరాచారి, చిట్టి నాయక్ విజయ బాబు, సాదిక్, తిరుపతి నాయక్, సిఆర్‌యంటీలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండీ డాక్టర్ చాపల వంశీకృష్ణ పుట్టినరోజు వేడుకలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)

శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకలు కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా, శ్రీరామ్ హాస్పిటల్‌లో, హాస్పటల్ సిబ్బంది వంశీకృష్ణ చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నగరంలోని పలువురు వంశీకృష్ణకి శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు వైద్యం చేయడంలో సేవలు అందిస్తున్న వ్యక్తి వంశీకృష్ణ అని పలువురు ప్రశంసించారు.

## పొదిలి నగర పంచాయతీ వైఎస్సార్‌సీపీ నూతన అధ్యక్షుడు సానికొమ్ము శ్రీనివాసరెడ్డికి అభినందనలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 24)

పొదిలి నగర పంచాయతీ వైఎస్సార్‌సీపీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన సానికొమ్ము శ్రీనివాస్‌రెడ్డిని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ రమణారెడ్డి శ్రీనివాసరెడ్డి నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ ఏఎంసి చైర్మన్ వై వెంకటేశ్వరరావు, పొదిలి మాజీ ఏఎంసి చైర్మన్ జి శ్రీనివాసులు, చైనా, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి నగర పంచాయతీ వైసీపీ అధ్యక్షుడిగా సానికొమ్ము శ్రీనివాసరెడ్డి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 24)

వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం తాజాగా ప్రకటించిన వివిధ పదవులలో పొదిలి నగర పంచాయతీ (మున్సిపాలిటీ) పార్టీ అధ్యక్షుడుగా సానికొమ్ము శ్రీనివాసరెడ్డిని నియమించింది. ఈ సందర్భంగా ఆయనకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలియజేశారు.

# త్రిబుల్ ఐటీకి మర్రిపూడి మండల విద్యార్థులు ఎంపిక











(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జూన్ 24)

మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన 7 గురు విద్యార్థులు సీట్లు పొందినట్లుగా మండల విద్యాశాఖ అధికారి ఇ.వి.రంగయ్య తెలియజేశారు. కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఉలవపాటి నిహారిక, చల్లపల్లి తులసి, మూలే ప్రత్యూష, రమావత్ సాయి సాత్విక, అట్లా బాల మనోహర్ రెడ్డి ఐదుగురు విద్యార్థులు,మర్రిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి గురజాల పల్లవి, గురజాల దీపిక ఇద్దరు విద్యార్థులకు నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం,ఒంగోలు క్యాంపస్ నుండి సీట్లు పొందినట్లుగా తెలియజేశారు. ఈ నెల 30వ తేదీ నుంచి నూజివీడు క్యాంపస్ నందు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు.

## నవోదయ కోచింగ్ సెంటర్లను తనిఖీ



(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 24)

మండలంలో నవోదయ కోచింగ్ సెంటర్లను, పాఠశాల సమయంలో నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎంఈవోలు మల్యాద్రి, శ్రీనివాసులు హెచ్చరికలు చేశారు.పట్టణంలో నిర్వహిస్తున్న పలు కోచింగ్ కేంద్రాలను మంగళవారం ఎంఈవోలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పేరు నమోదయ్యి, అనధికారికంగా నవోదయ కోచింగ్ సెంటర్లలో అభ్యసిస్తున్న పలువురు విద్యార్థులను అధికారులు గుర్తించారు. పాఠశాల వేళల్లో కోచింగ్ కేంద్రాలను నిర్వహించకూడదని, నవోదయ కోచింగ్ సెంటర్లు నిర్వహించేందుకు వారికి అనుమతులు లేవని అన్నారు.అలాగే అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,పాఠశాలకు హాజరు కాని విద్యార్థులకు హాజరు పట్టీలో ఆబ్సెంట్ వేయాలని,లేనిచో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## పోకూరు హైస్కూల్ సమీపంలో రోడ్డు ప్రమాదం ఒకరి మృతి







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 24)

మొగిలిచర్ల నుంచి కందుకూరు వెళుతున్న పొగాకు చెక్కుల ట్రాక్టర్‌ను వెనుక నుంచి కారు ఢీకొట్టింది. మంగళవారం వేకువజామున 4 గంటలకు ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ట్రాక్టర్ ఇంజన్ తిరగబడి మొగిలిచర్ల ఎస్సీ కాలనీ చెందిన స్వర్ణ చిన్నయ్య అనే రైతు అక్కడికక్కడే మృతి చెందారు. కాగా కదిరి నుంచి విజయవాడకు కారు వెళుతుంది. కారులో ప్రయాణిస్తున్న ముస్లిం కుటుంబానికి చెందిన పలువురుకి తీవ్ర గాయాలయ్యాయి.

# లక్ష్యం మేరకు కౌలు రైతులకు పంట సాగుదారు

## హక్కుల కార్డులను మంజూరు చేయాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 24)

జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు కౌలు రైతులకు పంట సాగుదారు హక్కుల కార్డులను మంజూరు చేసేలా రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల్ క్రిష్ణ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల్ క్రిష్ణ, ఆర్డీఓలు, తహసిల్దార్లు, మండల సర్వేయర్లు, గృహనిర్మాణ, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులతో సమావేశమై రెవెన్యూ అంశాలకు సంబంధించి పిజిఆర్ఎస్ పెండింగ్, కౌలు రైతులకు పంట సాగుదారు హక్కుల కార్డుల మంజూరు, రీ వెరిఫికేషన్ అఫ్ హౌస్ సైట్స్, హౌస్ సైట్ అప్లికేషన్స్, వాటర్ టాక్స్ కలెక్షన్, కోర్టు కేసుల పురోగతి, రీ సర్వే ప్రక్రియ, నిత్యావసర సరుకుల పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు తదితర అంశాలపై క్షుణ్ణంగా సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కౌలు రైతులకు అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, నిజమైన కౌలు రైతులకు సీసీఆర్సి కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 46,015 సిసిఆర్సి కార్డులు మంజురు చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నిజమైన కౌలు రైతులకు సీసీఆర్సి కార్డులు మంజూరు చేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో పిజిఆర్ఎస్‌లో వచ్చిన రెవెన్యు అంశాలకు సంబంధించిన ఆర్జీల పరిష్కారానికి తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి, నాణ్యతతో పరిష్కారం చూపాలన్నారు. ఆర్జీల పరిష్కారానికి సంబంధించి ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేసిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సక్రమంగా ఎండార్స్మెంట్ చేశారా లేదా పరిశీలన చేయాలని డివిజనల్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో డివిజనల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్దిదారుల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి నివేశన స్థలాల కోసం ఎన్ని అర్జీలు వచ్చాయి, అందులో ఎన్ని అర్హత గలవి, ఎంత స్థలం అందుబాటులో వుంది తదితర వివరాలను గ్రామాల వారీగా పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్, తహసిల్దార్ల ను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఇంటిపట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియ పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల పై ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో వాటర్ ట్యాక్స్ వసూలు పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భూముల రీసర్వే ప్రక్రియ రెవెన్యూ శాఖలో అతి ముఖ్యమైన అంశమన్నారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించకుండా రీసర్వే ప్రక్రియ పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వక క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు తయారు చేసి పంపాలన్నారు. జిల్లాలో నిత్యావసర సరుకుల పంపిణీ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అమలు జరగాలని, అలాగే కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డిఓలు లక్ష్మిప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాసరావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పౌర సరఫరాల అధికారి పద్మశ్రీ, పౌర సరఫరాల శాఖ డిఎం వరలక్ష్మి, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ బాషా, వివిధ సెక్షన్స్ సుపరింటెండెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com